సమస్యలు పరిష్కరించాలి

ఆమనగల్లు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని నిర్వహిస్తున్న దశల వారి పోరాట కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 21న బొంగులూరు గేటు నుంచి మన్నెగూడ వరకు 10కే రన్ నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకుడు పెంటయ్య, ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు అనిత, ప్రధాన కార్యదర్శి చంద్రకళలు చెప్పారు. ఈ సందర్భంగా ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రూ.18వేలు వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ డాక్టర్ పరీక్షిత్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

షాద్‌నగర్ అర్బన్, జనవరి17(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కమల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జంతుశాస్త్రం, ఆంగ్లం బోధించేందుకు అధ్యాపకులు కావాలన్నారు. అభ్యర్థులు పీజీలో కనీసం 55 శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఎస్సీ, ఎస్టీలు అయితే 50 శాతం ఉండాలని తెలిపారు. వాటితో పాటు నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తిగలవారు ఈ నెల 21 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 22న హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు. ఇతర వివరాలకు షాద్‌నగర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని కోరారు.

సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి


మాట్లాడుతున్న లీలాలక్ష్మారెడ్డి

కడ్తాల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సంస్కృతి సంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కౌన్సిల్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు కొర్పోలు లీలాలక్ష్మారెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. కడ్తాల మండలం అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలోని ది ఎర్త్ సెంటర్‌లో కౌన్సిల్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్, సీసీఆర్టీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ విద్యా సదస్సులో భాగంగా రెండో రోజు శుక్రవారం లీలాలక్ష్మారెడ్డి పాల్గొన్నారు. భూమి, పర్యావరణ, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ, మానవతా విలువల పెంపు గురించి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన డీఆర్పీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతిలో భాగంగా అన్నలదేవి రాజేశ్ పేరిణి నృత్య రూపకం, నాట్యాచార్యులు పెరుమాండ్ల వేణుగోపాల్ నృత్య రూపకం, కత్తి స్వరూప రాణి బోనాల పండుగ నృత్య రూపకాలు అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా లీలాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పైనే భావితరాల మనుగడ ఆధారపడి ఉందన్నారు. భూమిని రక్షించుకోకపోతే ప్రమాదమని ఆమె పేర్కొన్నారు. సీజీఆర్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ శాస్త్రవేత్తలు డాక్టర్ సాయిభాస్కర్ రెడ్డి, డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సీజీఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, గన్నారం ప్రభాకర్, రాజమల్లు, వెంకటేశ్వర్ రావు, నాగరాజు, అనుదీప్, నగేశ్, తదితరులు పాల్గొన్నారు.



50 వేల లోపే..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులు



- కసరత్తు దాదాపు పూర్తి చేసిన అధికారులు
- కొలిక్కి వస్తున్న వ్యవసాయ కూలీల సంఖ్య
- ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డుల ఆధారంగా వివరాల సేకరణ
- గుంట భూమి ఉన్నా పథకానికి దూరం

"ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 26 నుంచి పథకం అమలు చేయడానికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వడివడిగా చేపడుతుంది. ఈ పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు రూ.12వేల చొప్పున అందించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆయా కుటుంబాలకు రెండు విడతలుగా ఆరు నెలలకోసారి రూ.6వేల చొప్పున ఖాతాల్లో జమ చేస్తారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చింది. ఉమ్మడి జిల్లాలో 50వేల లోపే లబ్ధిదారులు ఉండే అవకాశం ఉందని అధికారుల లెక్కల్లో స్పష్టమవుతోంది.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : రైతాంగం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూలీలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది. వారికి ప్రతి ఏటా రూ. 12వేల ఆర్థిక సహాయం అందచేస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రకటించింది. గణతంత్ర దినోత్సవం రోజున ఈ పథకాన్ని ప్రారంభించి భూమి లేని నిరుపేద కూలీలకు ఏటా రూ. 12వేల ఆర్థిక సహాయం అందచేయనుంది. ఈ సహాయాన్ని ఏటా రెండు విడతలుగా రూ.6వేల చొప్పున నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేసేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేసింది. ప్రభుత్వం వద్ద ఇప్పటికే ఉన్న ఉపాధి కూలీల జాబితాతో పాటు ధరణి వివరాలతో సరిపోల్చి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో

మిగతా 7వ పేజీలో...

గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

» అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్


సమావేశంలో మాట్లాడుతున్న ప్రతిమాసింగ్

రంగారెడ్డి అర్బన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. స్టేజీని పూలతో అందంగా అలకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. కలెక్టరేట్‌ను, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదిబట్ల మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావును ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, అధికారులు పాల్గొన్నారు.

భూముల వివరాలను పక్కాగా నమోదు చేయాలి

యాచారం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : రైతు భరోసా పథకం అమలు కోసం చేపట్టిన భూ సర్వేను పక్కా చేపట్టాలని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలోని రైతువేదికలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాలలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల గురించి అదనపు కలెక్టర్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. ఆ విషయం కోర్టు పరిధిలో ఉందన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను సాగుకు యోగ్యం కానట్లు గుర్తిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డుల జారీలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ఇబ్రహీంపట్నం ఆర్‌డీవో అనంతరెడ్డి, తహసీల్దారు అయ్యప్ప, వ్యవసాయశాఖ ఏడీఏ సుజాత, వ్యవసాయాధికారి సందీప్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మురళి, రామకృష్ణ తదితరులున్నారు.

నిలదీస్తే అక్రమ కేసులా..?

- న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు
- హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం
- రైతు ధర్నాలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న కేటీఆర్

షాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాటం సాగిస్తామని, ఇది ఆరంభం మాత్రమే అని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహమూద్‌అలీ, ఎంఎల్‌సీ నవీన్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, మెతుకు ఆనంద్, కొప్పుల మహేష్‌రెడ్డి, అంజయ్యయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... రైతులకు రెండు విడతల రైతు బంధును రేవంత్‌రెడ్డి ఎగ్గొట్టాడని ఆరోపించారు. అభయ హస్తం కింద 18ఏళ్ల నిండిన మహిళలకు నెలకు రూ.2500 ఇస్తానన్న హామీ నేటికీ నెరవేర్చలేదన్నారు. డిసెంబర్ 9 తరువాత రైతుబంధు కింద ఎకరాకు రూ. 15వేలు ఇస్తానని

మిగతా 8వ పేజీలో...

లక్షలు వెచ్చించారు.. వినియోగం మరిచారు

- ఆమనగల్లులో నిరుపయోగంగా ఇరిగేషన్ భవనం
- స్థలం అన్యాక్రాంతమయ్యే ప్రమాదం
- వినియోగంలోకి తేవాలని కోరుతున్న స్థానికులు

7



ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు

తొండుపల్లి టోల్‌ప్లాజా వద్ద ఆర్టీఐ అధికారుల తనిఖీలు

7

సాగు భూములకే రైతు భరోసా

» జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు


చేవెళ్లలో భూములను పరిశీలిస్తున్న నర్సింహారావు

చేవెళ్ల, జనవరి17(ఆంధ్రజ్యోతి): సాగులో ఉన్న భూములకే రైతు భరోసా పథకం వర్తిస్తుందని, ఇందులో భాగంగా భూ సర్వే చేపడుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని తంగడపల్లి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ వ్యవసాయానికి యోగ్యం కాని భూములను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు, ఏవో శంకర్‌లాల్, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దీపారాధన

» రెండో రోజు కొనసాగిన జేపీ దర్గా ఉర్సు
» వేలాదిగా తరలివచ్చిన భక్తులు


దర్గాలో భక్త జనసందోహం

కొత్తూర్, జనవరి 17:(ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులోని హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం రాత్రి భక్తిశ్రద్ధలతో దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. దర్గా ఆవరణలో వక్ఫ్‌బోర్డు అధికారులతో పాటు, మహిళలు కొవ్వత్తులు వెలిగించి భక్తిని చాటుకున్నారు. ముస్లింలు దర్గాలో నమాజులు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వేలాదిగా తరలివచ్చి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అలాగే నియాజ్‌లు నిర్వహించి అన్నదానాలు చేశారు. కొత్తూర్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు, ఎస్ఐలు శ్రీనివాస్, మురళీగౌడ్ ఆధ్వర్యంలో బందో బస్తు ఏర్పాటు చేశారు. శనివారం ఖత్మేఖురాన్‌తో దర్గా ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయి.


దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్న మహిళలు

మార్కెట్ ధరతో పరిహారం చెల్లించాలి



అగర్‌మియాగూడలో రైతులతో సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య

కందుకూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కందుకూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న ఫోర్త్‌సిటీ రోడ్డుకు భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు ఎకరాకు బహిరంగ మార్కెట్ ధరతో సమానంగా పరిహారం చెల్లించాలని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి యాదయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని లేమూరు, అగర్‌యాగూడ, తిమ్మాపురం గ్రామమాల్లో బాధిత రైతులతో మాట్లాడారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న కందుకూరు, ఇబ్రహీంపట్నం, యాచారం, కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లో విలువైన భూములను రాష్ట్ర ప్రభుత్వం ఫోర్త్‌సిటీకి రోడ్డు పేరుతో సేకరిస్తుందని, రైతులకు మాత్రం తూతూమంత్రంగా పరిహారం ఇవ్వడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రాంతంలో బహిరంగ మార్కెట్‌లో ఎకరా రూ.5 కోట్లు పలుకుతుందని, ప్రభుత్వం రూ.25 లక్షల నుంచి రూ.90లక్షల వరకు పరిహారం ఇవ్వడానికి ప్రణాళికలు వేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం బలవంతంగా చేపట్టనున్న భూసేకరణను అడ్డుకుంటామని, మార్కెట్ ధరతో పరిహారం చెల్లించాలని తమ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లేమూరు మాజీ సర్పంచ్ ఢిల్లీ గణేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసుదన్ రెడ్డి, అంజయ్య, కందుకూరు, మహేశ్వరం, ఆమనగల్లు మండలాల పార్టీ కార్యదర్శులు బుట్టి బాల్‌రాజ్, ఏ.శేఖర్, శివశంకర్, జిల్లా వ్యవసాయ సంఘం నాయకులు కుమార్, శ్రీనివాస్, చందు, కవిత పాల్గొన్నారు.

'ఐడీపీఎల్'పై ఎంపీ ఈటలతో చర్చ



ఈటల రాజేందర్‌తో కమిటీ సభ్యులు

మేడ్చల్ టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో మూతబడ్డ ఐడీపీఎల్ పరిశ్రమను పరిశీలించడానికి వచ్చిన కెమికల్స్, ఫర్టిలైజర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు శనివారం మేడ్చల్ మున్సిపాలిటీ పూడూరు శివారులోని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యక్షుడు కీర్తి ఆజాద్‌ను సన్మానించారు. అనంతరం ఐడీబీఎల్ పరిశ్రమ మూత పడటానికి గల కారణాల గురించి చర్చించారు. కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ సభ్యులుగా ఉన్న ఎంపీలు, మేడ్చల్-మల్కాజ్గిరి రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి నాయకులు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, శేఖర్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ విడుదల చేస్తున్న ఏడీఈ అశోక్

శామీర్‌పేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విద్యుత్ ఎంప్లాయ్ యూనియన్ హెచ్-82 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఏడీఈ అశోక్ విడుదల చేశారు. శుక్రవారం మండల కేంద్రం శామీర్‌పేట విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఏడీఈ చేతులమీదుగా ఆ యూనియన్ సర్కిల్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించి ఏఈ రాఘవేంద్రరావుకు అందజేశారు. కార్యక్రమంలో ఏడీఈ సబ్ ఇంజినీర్ శ్రీధర్, హెచ్-82 యూనియన్ కార్మికులు ప్రకాశ్, శోభన్, చంద్రశేఖర్, శ్రీకాంత్, బాబురావు, ప్రవీణ్, అనిల్, నజీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సాగుకు పనికిరాని భూములను గుర్తిస్తున్నాం



వ్యవసాయేతర భూములను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

యాలాల, జనవరి 17, (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో సాగుకు పనికిరాని భూములను పరిశీలిస్తున్నామని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండల పరిధిలోని కోకట్ గ్రామ శివారులో వ్యవసాయేత భూములను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి గ్రామంలో సాగుకు పనికిరాని భూములను గుర్తిస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డుల సర్వే కూడా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజయ్య, ఆర్ఐ శరణ్, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గట్టుమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఏసీపీ



గట్టుమైసమ్మను దర్శించుకుంటున్న మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి

ఘట్‌కేసర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ గట్టు మైసమ్మ అమ్మవారిని శుక్రవారం మాల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి దర్శించుకున్నారు. ఆదివారం జరిగే జాతర సందర్భంగా ఆయన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం నిఘాను పర్యవేక్షించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని, ఈఓ భాగ్యలక్ష్మి, ఇన్‌స్పెక్టర్ పరశురాం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు



తొండుపల్లి టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేస్తున్న ఆర్టీఏ అధికారులు

శంషాబాద్ రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ అధికారులు మూడో రోజు పది కేసులు నమోదు చేశారు. మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి టోల్‌ప్లాజా వద్ద ఎంవీఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులకు బదులు కమర్షియల్ యాక్టివిటీ, ఇద్దరు డ్రైవర్లు ఉన్న చోట ఒక్కడే డ్రైవర్, పర్మిట్లు సరిగా లేకపోవడం, తెలంగాణ ట్యాక్స్ చెల్లించకపోవడం వంటి నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆరెంజ్ ట్రావెల్స్, ఇంటర్ సిటీ, వైఏఎస్ ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఎంవీఐ నవీన్‌కుమార్, సాయికృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐని ఇన్ముల్‌నర్వకు తరలించేందుకు కృషి

వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా



మాట్లాడుతున్న సయ్యద్ అజ్మతుల్లా, పక్కన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న జేపీ ఐటీఐని ఇన్ముల్‌నర్వ ప్రాంతానికి తరలించేందుకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి కృషి చేస్తానని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా తెలిపారు. ఈనెల 3న ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన 'సాంకేతిక విద్యకు దూరం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి వక్ఫ్ బోర్డు చైర్మన్ స్పందించారు. దర్గా ఉర్సులో పాల్గొనడానికి వచ్చిన అజ్మతుల్లా ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాలోకి మారిందన్నారు. ప్రస్తుతం జేపీ దర్గా పేరిట ఉన్న జేపీ ఐటీఐ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కొనసాగుతుందని, దీంతో ఈ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్య అందడం లేదన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వక్ఫ్‌బోర్డు అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి జేపీ ఐటీఐ ఇన్ముల్‌నర్వ ప్రాంతానికి తీసుకవచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఎకరానికి రూ.2 కోట్లు ఇవ్వాలి

బేగరికంచ రైతుల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ గోపాల్

కందుకూరు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మీర్కాన్‌పేట రెవెన్యూలో ఏర్పాటు చేస్తున్న ఫోర్త్‌సిటీ రోడ్డుకు భూములు కోల్పోయే రైతుకు ఎకరానికి రూ.2 కోట్ల పరిహారంతోపాటు ఎకరాకు 121 గజాల ఇంటి స్థలం, ఉద్యోగం ఇవ్వాలని బేగరికంచ రైతులు అధికారులకు విన్నవించారు. శుక్రవారం తహసీల్దార్ కె.గోపాల్ బేగరికంచలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మీర్కాన్‌పేట రెవెన్యూ పరిధిలోని బేగరికంచ గ్రామానికి చెందిన 43 మంది రైతులు 35 ఎకరాల ఆలయ భూముల్లో కబ్జాలో ఉన్నారని, వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం ఇచ్చి భూములు తీసుకోనున్నట్లు తెలిపారు. రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎకరానికి రూ.7 లక్షలు, మరికొందరికి రూ.12 లక్షల పరిహారం ఇచ్చిందని, ఈసారైనా తమ వద్ద భూములు తీసుకుంటున్న ప్రభుత్వం ఎకరాకు రూ.2 కోట్లు, భూములు కల్పోయే రైతులకు 121 గజాల ఇంటి స్థలం, ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. రైతులు కోరిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో భూసేకరణ డిప్యూటీ తహసీల్దార్ తారక్, ఎంఆర్ఐ యాదగిరి పాల్గొన్నారు.

ముమ్మరంగా భూ వివరాల సేకరణ

- సాగుకు యోగ్యం కాని భూములపై సర్వే
- గ్రామ సభల్లో జాబితా ప్రదర్శన
- ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి



ఆమనగల్లులో రెవెన్యూ మ్యాప్‌ను పరిశీలిస్తున్న జగదీశ్వర్ రెడ్డి

ఆమనగల్లు /కడ్తాల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా అమలులో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారం సాగు కు యోగ్యం కాని భూముల వివరాల సేకరణ కార్యక్రమం డివిజన్ పరిధిలో ముమ్మరంగా సాగుతుందని కందుకూరు ఆర్డీవో నెల్లూరు జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, కందుకూరు, మహేశ్వరం, బాలాపూర్, మండలాల్లో సర్వే కోసం 12 బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల పరిధిలో శుక్రవారం ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి పర్యటించారు. ఆయా రైతు వేదికల్లో అధికారులతో సమావేశమయ్యారు. రెవెన్యూ మ్యాప్‌లను పరిశీలించారు. సాగులో లేని భూములను పరిశీలించి రైతు భరోసా నుంచి తొలిగించాలని తహసీల్దార్లు లలిత, ముంతాజ్, ఏవోలు శ్రీనివాస్ గౌడ్, శ్రీలతకు ఆదేశించారు. సోమవారం నుంచి నిర్వహించే గ్రామసభల్లో సాగుకు యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి అభ్యంతాలు ఉంటే స్వీకరించాలని సూచించారు. సేద్యానికి అనుకూలంగా ఉన్న భూములన్నింటికీ రైతు భరోసా అందుతుందని తెలిపారు.

లక్షలు వెచ్చించారు..
వినియోగం మరిచారు

- ఆమనగల్లులో నిరుపయోగంగా ఇరిగేషన్ భవనం
- స్థలం అన్యాక్రాంతమయ్యే ప్రమాదం
- వినియోగంలోకి తేవాలని కోరుతున్న స్థానికులు



ఆమనగల్లు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యంతో అనేక ప్రభుత్వ భవనాలు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. సర్కార్ ఆస్తుల పరిరక్షణ, వినియోగంలో అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం విమర్శలకు తావిస్తుంది. ఇందుకు ఆమనగల్లు పట్టణంలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయ భవనం నిదర్శనంగా నిలిచింది. మూడు దశాబ్దాల క్రితం హైదరాబాద్ రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన ఇరిగేషన్ శాఖకు కార్యాలయ భవనం నిర్మించారు. కొంతకాలంపాటు చిన్న నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది అందులో కార్యకలాపాలు సాగించారు. భవనాన్ని అనుసరించి శ్మశానవాటిక ఉండడంతో దాన్ని ఖాళీ చేశారు. భవనం నిరుపయోగంగా ఉండడంతో తలుపులు, కిటికీలు, బండలు, ఇతర వస్తువులు అపహరణకు గురయ్యాయి.

దశాబ్దం క్రితం మరమ్మతులు

ఇరిగేషన్ భవనాన్ని వినియోగంలోకి తేవాలన్న స్థానికుల విన్నపం మేరకు దశాబ్దం క్రితం రూ.2 లక్షలు వెచ్చించి మరమ్మతులు చేశారు. కానీ, వినియోగం లేకదీంతో మూగజీవాలకు అవాసంగా మారింది. ముళ్ల పొదలు, చెత్తతో నిండిపోయింది. నిర్లక్ష్యం చేస్తే కోట్ల రూపాయాల విలువ చేసే స్థలం అన్యాక్రాం తమయ్యే ప్రమాదం ఉంది. ఇరిగేషన్ శాఖకు ఆమనగల్లు పూర్వపు పంచాయతీ సమితి పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల్లో ఎక్కడా కార్యాలయం లేదు. ఆ శాఖ అధికారులు ఎక్కడ ఉంటారో, ఎప్పుడు వచ్చి వెళ్తారో తెలియని పరిస్థితి. ఆ శాఖకు సంబంధించి భవనం ఒకటి ఉందన్న విషయం రికార్డుల్లో ఉందో లేదో తెలియదు. భవ నానికి మరమ్మతులు చేసి వినియోగంలో కి తెస్తే డివిజన్ స్థాయి కార్యాలయానికి ఉపకరిస్తుంది. నాలుగు మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. చాలా కాలంగా ఇరిగేషన్ ఏఈ, డీఈఈ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజాప్రతినిధులు, నాయ కులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయినా స్పందన లేదు. ఆదిశగా ఎవరూ చొరవ తీసుకోవడం లేదు. ఇప్పటి కైనా ఉన్నతాధికారులు, ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులు భవనాన్ని వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

మరమ్మతులు చేయాలి



ఆమనగల్లు పట్టణంలో నిరుపయోగంగా ఉన్న ఇరిగేషన్ శాఖ భవనాన్ని మరమ్మతు చేసి వినియోగంలోకి తేవాలి. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలి. భవనం అలాగే వదిలేస్తే స్థలం అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉంది. ఆమనగల్లులో ఇరిగేషన్ శాఖ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేస్తే నాలుగు మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

\- బైకని యాదమ్మశ్రీశైలం యాదవ్, కౌన్సిలర్, ఆమనగల్లు

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం



ఆమనగల్లు ఇరిగేషన్ శాఖ కార్యాలయ భవనాన్ని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. ఇప్పటికే ఇరిగేషన్ శాఖ డివిజన్ కార్యాలయం ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయాం. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. భవనాన్ని ఆధునీకరించి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

\- యాట గీతానర్సింహ, ఏఎంసీ చైర్మన్, ఆమనగల్లు

50వేల లోపే..

(5వ పేజీ తరువాయి)

ఉపాధి హామీ పథకం కింద కనీసం 20 రోజులకు పైబడి పనిచేసిన వారిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా ప్రాథమికంగా గుర్తిస్తున్నారు. కూలీల జాబ్‌కార్డుల ఆధారంగా వివరాలను సేకరిస్తున్నారు. ఈ జాబితాను ధరణి పోర్టల్‌తో అనుసంధానం చేసి ఇందులో భూమి ఉన్నవారిని గుర్తించి జాబితా నుంచి వీరిని తొలగిస్తున్నారు. ఇలా రెండు విడతలుగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేస్తున్నారు. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఈ ప్రక్రియ దాదాపు పూర్తయ్యింది. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు మరోసారి ఈ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించనున్నారు.

గుంట భూమి ఉన్నా అనర్హులే..

ఉమ్మడి జిల్లాలో గుంటల్లో భూమి ఉన్నవారు అనేక మంది ఉన్నారు. వీరికి గత ప్రభుత్వం గుంట లెక్కన రైతు బంధు ఇచ్చేది. గుంట విస్తీర్ణం ఉన్న వారికి కూడా రైతు బంధు కింద గతంలో రూ. 250ల చొప్పున ఇచేవారు. గుంటల్లో భూమి ఉన్న వారు అనేక మంది ఉన్నారు. వీరంతా కూడా దాదాపు కూలీలుగా చేస్తుంటారు. అయితే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఇలాంటి వారికి లబ్ధిచేకూరే అవకాశాలు లేవు. గుంట భూమి ఉన్నా కూడా ప్రభుత్వం వీరిని కూలీలుగా గుర్తించడం లేదని తెలిసింది. ప్రస్తుతం అధికారులు చేస్తున్న కసరత్తు ప్రకారం అసలు భూమి లేని వారిని మాత్రమే కూలీలుగా గుర్తిస్తున్నారు. 10 గుంటలలోపు ఉన్న వారికైనా ఈ పథకం కింద లబ్ధిచేకూర్చాలని కొందరు కోరుతున్నారు. అయితే ఈ విషయంపై ప్రభుత్వం కూడా క్షేత్రస్థాయి నుంచి కొంత సమాచారం సేకరించి సానుకూల నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. అలాగే కొందరికి ప్రభుత్వం గతంలో భూములు అసైన్ చేసింది. కానీ ఈ భూములు సాగుకు యోగ్యమైనవి కాకపోవడంతో ఇలాంటి వారంతా నిత్యదినసరి కూలీలుగా పనిచేస్తున్నారు. అలాగే మరి కొందరు ఉపాధి పనులకు వెళ్లకుండా వ్యవసాయేతర కూలీలుగా ఇతర రంగాల్లో పనిచేస్తున్నారు. అలాంటి వారి పేర్లు ఉపాధి డేటాలో కనిపించే ఆస్కారం లేదు. ఇలాంటి వారి విషయంలో ప్రభుత్వం ఏం చేస్తుందనేది తెలియడం లేదు.

రంగారెడ్డి జిల్లాలో 14,248 మంది

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అధికారులు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తిచేశారు. రంగారెడ్డిజిల్లాలో దాదాపు లక్ష మంది ఉపాధి హామీ కూలీలు జాబ్‌కార్డులను కలిగి ఉండగా, ఇందులో గత ఆర్థిక సంవత్సరంలో 20 రోజులకు మించి పనిచేసిన వారు దాదాపు 80వేల మందికిపైగా ఉన్నారు. ఈ జాబితాను ధరణి పోర్టల్‌తో అనుసంధానం చేసి ఇందులో భూమి ఉన్నవారిని జాబితా నుంచి తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు అధికారులు తేల్చిన లెక్కల ప్రకారం రంగారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి 14,248 మంది లబ్ధిదారులను గుర్తించారు. ఈ సంఖ్య మరికొంత పెరిగే అవకాశాలు ఉన్నాయి. అలాగే వికారాబాద్ జిల్లాల్లో కూడా ఇప్పటి వరకు దాదాపు 22వేల మంది లబ్ధిదారులను గుర్తించారు. ఇక మేడ్చల్ జిల్లాలో సుమారు వెయ్యి మందిని ఈ పథకానికి లబ్ధిదారులుగా ఇప్పటి వరకు గుర్తించారు. తుది జాబితాను సిద్ధం చేసేందుకు ఈనెల 20 వరకు ప్రభుత్వం గడువు విధించింది.

వికారాబాద్‌లో యువ దంపతుల ఆత్మహత్య



శ్రీకాంత్‌రెడ్డి, అఖిలరెడ్డి (ఫైల్)

వికారాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): యువ దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం కలకలం రేపింది. వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ పట్టణం కొత్తగడికి చెందిన పట్లోళ్ల శ్రీకాంత్‌రెడ్డి(29), మామ కూతురు అఖిలరెడ్డి(24)ని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కుమారుడు ఆరుష్‌రెడ్డి ఉన్నారు. నెల రోజులుగా దంపతులు వికారాబాద్‌లోని వెంకటేశ్వర కాలనీలో అద్దెకుంటున్నారు. శ్రీకాంత్‌రెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్‌లో ఉద్యోగం చేస్తుండగా, అఖిల రెడ్డి గృహిణిగా ఉంటుంది. శుక్రవారం సాయంత్రం వీరి కుమారుడికి ఆరోగ్యం బాగాలేక పోవడంతో శ్రీకాంత్‌రెడ్డి తండ్రి గోవర్ధన్‌రెడ్డి ఆస్పత్రికి తీసుకెళ్లగా శ్రీకాంత్‌రెడ్డి, అఖిలరెడ్డిలు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. శ్రీకాంత్‌రెడ్డి తండ్రి ఇంటికి వచ్చిచూసే సరికి మృతి చెంది ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాలను వికారాబాద్ ఆస్పత్రిలోని మార్చురికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

విజేతలకు బహుమతులు అందజేత



చౌదరిగూడ : క్రీడాకారులతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

చౌదరిగూడ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కొందుర్గు మండల కేంద్రంలోని పెరుమాల్ గ్రౌండ్‌లో నిర్వహించిన కేపీఎల్ సీజన్ -5 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బహుమతులు అందజేశారు. కేకేఆర్, ముంబాయి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ముంబాయి జట్టు గెలుపొందింది. విన్నర్ టీంకు దాత బోయశంకర్ రూ.30 వేలు, రన్నర్‌కు తంగెళ్లపల్లి మాజీ సర్పంచ్ ఎదిర రామకృష్ణ రూ.20 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొందుర్గు వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

తలకొండపల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వెంకటాపూర్, చెన్నంపల్లి, మాదాయిపల్లి గ్రామాల్లో వారం పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. చెన్నంపల్లి, వెంకటాపూర్ క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి మాదాయిపల్లి టీంకు రూ. 5వేల నగదును అందజేశారు.

సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

- ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా చీమల దండులా తరలిరావాలి
- 28న మహేశ్వరానికి మంద కృష్ణ మాదిగ
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ



సమావేశంలో ఎమ్మార్పీఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు

మహేశ్వరం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా హైదరాబాద్‌లో నిర్వహించే సదస్సుకు వేల గొంతులు, లక్ష డప్పులతో చీమల దండులా కదలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ మండల బాధ్యుడు బక్కని రవి, మండలాధ్యక్షుడు ఎర్ర గణేశ్‌మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం మహేశ్వరంలో మాదిగ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జరిగితే 59 ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి ఈ నెల 28న మహేశ్వరంలో నార్వహించే సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. దేశమంతా ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతుంటే మాల సామాజిక వర్గానికి చెందిన కొందరు వర్గీకరణను వ్యతిరేకిస్తూ కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని మండిపడ్డారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూల తీర్పు ఇచ్చిందన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే సభకు మాదిగలు ఆటపాటలు, డప్పుల దరువులతో భారీగా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు వత్తుల రఘుపతి, చంద్రయ్య, నందం, బక్కని రవి, గణేష్, నర్సింహ, మద్దిలేటి మాదిగ, ప్రశాంత్, ఆగమయ్య, జంగయ్య, స్వామి, ఉపేంద్ర, శంకరయ్య, నర్సింహ, శ్రీహరి, చందు, యాదగిరి, రాకేశ్ పాల్గొన్నారు.

మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్న శ్రీనిధి కళాశాల

మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): శ్రీనిధి కళాశాల యాజమాన్యం ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపు విషయంలో మొండిగా వ్యవహరిస్తూ రీఅసెస్మెంట్‌కు సహకరించకుండా మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నదని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో ఆరోపించారు. శ్రీనిధి కళాశాల ఆరేళ్లుగా ఏడాదికి రూ.28.28 లక్షలే చెల్లిస్తున్నదని తెలిపారు. ట్యాక్స్ రీఅసెస్మెంట్ చేయడానికి సిబ్బందిని లోపలికి అనుమతించకుండా ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నదని పేర్కొన్నారు. మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం కళాశాల ప్రాపర్టీ ట్యాక్స్ రూ.కోటిపైగా చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఎంచాయతీ విధించిన ట్యాక్సునే ఆన్‌లైన్‌లో చెల్లిస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నదని మండిపడ్డారు. మున్సిపల్ అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఫోన్లు చేయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ఈ విషయమై ముఖ్యమంత్రికి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి శ్రీనిధి కళాశాల భవనాలకు రీఅసెస్మెంట్ చేయించి మున్సిపల్ నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

ఆలయాలను బాగు చేసుకుందాం



పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దేముల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రతి ఆలయాన్ని బాగుచేసుకుందామని, దానికి తనవంతు సహకారం ఉంటుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మంబాపూర్ మారుతి, గోపాల కృష్ణ ఆలయాలకు పాలకమండళ్లు ఏర్పడ్డాయి. మారుతి ఆలయం అధ్యక్షుడిగా వరప్రసాద్‌గౌడ్, ధర్మకర్తలుగా రాజవర్ధన్‌రెడ్డి, విజయ్‌కుమార్, రాములు, అనితను ఎన్నుకున్నారు. గోపాలకృష్ణ ఆలయ చైర్మన్‌గా ఎం.రాములు, ధర్మకర్తలుగా రేగొండి నర్సింహులు, సి.నారాయణరెడ్డి, లక్ష్మి ఎంపికయ్యారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో వారిచేత ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కొంతమంది ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాటిని ఎవరూ నమ్మొద్దన్నారు. రైతుభరోసాలో కోతలు విధిస్తారని చెపుతున్నారని, అది నిజం కాదని చెప్పారు. కేసీఆర్ వెయ్యి ఎకరాల ఫాంహౌజ్‌కు కూడా రైతు భరోసా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సాగుకు యోగ్యం కాని భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వడం లేదని తేల్చిచెప్పారు. మరో కార్యక్రమంలో ఎమ్మెల్యే 119 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, డైరెక్టర్ రవిగౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దారాసింగ్, తాండూరు, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు బాల్‌రెడ్డి, అంజయ్య, వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, విశ్వనాథ్‌గౌడ్, డాక్టర్ సంపత్, ఉత్తంచంద్, నరేందర్, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

మైనర్లు వాహనాలు నడిపితే కేసులు

యాచారం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులుంటాయని హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు, ఎస్సై తేజంరెడ్డి చెప్పారు. శుక్రవారం మేడిపల్లి, కుర్మిద్ద గ్రామాలలో వాహనాలు తనిఖీ చేశారు. ఓ బాలుడు బైక్‌నడుపుతూ పోలీసులకు చిక్కడంతో అతడితో పాటు ఉన్న యువకుడికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోమారు బాలుడు బైక్ నడిపితే బైక్ యజమానిపై కేసు నమోదు చేస్తామని చెప్పారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఆమనగల్లు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): బండోనిపల్లికి చెందిన జానకమ్మకు రూ.16 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరయ్యింది. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో మంజూరుకాగా.. శుక్రవారం నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతినిరంజన్, ప్రభాకర్, లింగయ్య, ఆనంద్‌లు ఉన్నారు.

ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆమనగల్లు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జిల్లా సహకార బ్యాంక్‌లు, పీఏసీఎస్‌ల ద్వారా దీర్ఘకాలిక రుణాలు పొందిన రైతులు ఏకకాల రుణ పరిష్కార పథకం(ఓటీఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్ కోరారు. జిల్లా సహకార బ్యాంక్ పాలకవర్గం దీర్ఘకాలిక రుణాలనుంచి రైతులకు విముక్తి కల్పించడానికి ఓటీఎస్ అమలుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఆమనగల్లు పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో శుక్రవారం ఓటీఎస్ అమలుపై సమావేశం నిర్వహించారు. రుణాల మంజూరు, ఓటీఎస్ పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల పీఏసీఎస్‌లలో దీర్ఘకాలిక రుణాలు పొందినవారు ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని, 2018 మార్చి 31 నాటికి రుణం తీసుకున్న రైతులు ఓటీఎస్‌కు అర్హులని, ఫిబ్రవరి 15వరకు ఓటీఎస్‌కు గడువు విధించినట్లు తెలిపారు.

నిలదీస్తే అక్రమ కేసులా..?

(5వ పేజీ తరువాయి)

సీఎం మాటతప్పాడన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు అవుతున్నా, అవి ఎక్కడ ఆగుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి కింద లక్షనూటపదహారు ఇస్తుంటే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దానికి అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఏమైందన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో 35 శాతం కూడా రుణమాఫీ కాలేదన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల సమయంలో ఓట్లు అడిగేందుకు కాంగ్రెస్ నాయకులు వస్తే ఆరు గ్యారెంటీలపై గల్లపట్టి నిలదీయాలన్నారు. కొడంగల్ ప్రజలు కంపెనీల కోసం భూములు ఇవ్వనందుకు స్థానిక మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు 40 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టి 35 రోజులు జైల్లో ఉంచి సీఎం రేవంత్ పైశాచిక ఆనందం పొందారని అన్నారు. రైతుల కోసం 365 రోజులూ జైలుకు వెళ్లడానికి సిద్ధమన్నారు. ఆసరా పింఛన్లు రూ. 2వేల నుంచి రూ.4వేలు, దివ్యాంగులకు రూ.3వేల నుంచి రూ.6వేలకు పెంచుతామని అమలులో పూర్తిగా విఫలమైందన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలయ్యే వరకు పోరాటం

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు (420 హామీలు) అమలయ్యేంత వరకు బీఆర్‌ఎస్ పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి సబితా రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విత్తనాలు నాటే సమయలో రైతుబంధు ఇచ్చేవారని, రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా ఇవ్వలేదన్నారు. పథకాలకు పండగల పేర్లు చెబుతూ సీఎం పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. గురుకులాల్లో కలుషిత ఆహారం తిని 54 మంది విద్యార్థులు మృతి చెందినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గుండాల అరాచకం పెరిగిందన్నారు. ఈ కార్ రేస్‌ను కేటీఆర్ తెలంగాణకు తీసుకువస్తే అవినీతి జరిగిందని ఆయనపై అక్రమ కేసులు బనాయించారన్నారు. రేవంత్ సర్కార్‌కు రైతుల శాపం తగులుతోందన్నారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఐదు రిజర్వాయర్లు కేసీఆర్ హయాంలోనే పూర్తిచేశామని అన్నారు. పెంటింగ్‌లో ఉన్న లక్ష్మీదేవిపల్లి ఒక రిజర్వాయర్‌ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్తీక్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్, ఆర్‌ఎస్. ప్రవీణ్‌కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, క్యామ మల్లేష్, నాయకులు శుభప్రద్ పటేల్, దేశమళ్ల ఆంజనేయులు, విజయ్‌కుమార్, స్వప్న, అనంతరెడ్డి, శ్రీరాంరెడ్డి, నర్సింగ్‌రావు, ప్రభాకర్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, కేతనరమేష్, కవిత, నర్సింహులుగౌడ్, వెంకట్‌యాదవ్, నారాయణరెడ్డి, మద్దూరి పాండు, సూద యాదయ్య, రాజేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నర్సింహులు, దర్శన్, సతీష్, బాల్‌రాజ్, నర్సింహారెడ్డి, మధుకర్ రెడ్డి, అయూబ్, మతీన్, ఇమ్రాన్, ఆరీఫ్, లక్ష్మయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కరుణాకర్ రెడ్డి

సొంతగూటికి కరుణాకర్‌రెడ్డి

చేవెళ్ల : బీజేపీ సీనియర్ నాయకుడు కరుణాకర్‌రెడ్డి ఎట్టకేలకు సొంతగూటికి చేరారు. మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కరుణాకర్‌రెడ్డి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ కండువా కప్పి ఆహ్వానించారు.

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం... మున్సిపల్ పరిధిలోని ఓఆర్ఆర్ సమీపంలో గుర్తుతెలియని శవం ఉందని డయల్ 100కు కాల్ రాగా.. పెట్రోల్ మొబైల్ 2లో విధులు నిర్వహిస్తున్న కె.శేఖర్, హోంగార్డ్ బాలాజీలు ఘటన స్థలానికి వెళ్లారు. దాదాపు 50 ఏళ్ల వయస్సు కలిగిన మృతి చెంది ఉన్నాడు. పరిసరాలను పరిశీలించగా.. పోలీసులకు కొంత దూరంలో సంచి కనిపించింది. అందులో ఆధార్ కార్డు లభించింది. అందులో మహ్మద్ అమనుల్లా, తండ్రి పేరు అబ్దుల్లా అని ఉంది. మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. మృతుడి ఒంటిపై మిలటరీ ప్యాంట్, బ్లాక్ కలర్ టీషర్టు ఉందని, సమీపంలో ఒక మద్యం బాటిల్ ఉందని పోలీసులు తెలిపారు. కాగా, మద్యం సేవించి మృతి చెందాడా? లేక ఫిట్స్ వచ్చి మృతి చెందాడా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి ఒంటిపై ఎలాంటి గాయలు లేవని పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

లైంగిక దాడి కేసులో నిందితుడి రిమాండ్



అజిత్

ఇబ్రహీంపట్నం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి మంగల్‌పల్లి వద్ద ఓ ప్రైవేటు గర్ల్స్ హాస్టల్‌లో బుధవారం రాత్రి ఓ ఇంజనీరింగ్ విద్యార్థినిపై లైంగికదాడికి పాల్పడ్డ అక్కనబోయిన అజిత్(22)ను శుక్రవారం రిమాండ్‌కు పంపినట్లు ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు. నల్లగొండ జిల్లా, గుర్రంపోడ్ మండలం, జిన్నాయిచింత గ్రామానికి చెందిన అజిత్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. బాలికల హాస్టల్ భవన యజమాని దగ్గర కొంతకాలంపాటు డ్రైవర్‌గా పనిచేసి ఇటీవలే మానేసి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల వర్తింపు



మొయినాబాద్ రూరల్ : అప్పోజిగూడలో భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్ గౌతమ్ కుమార్

కేశంపేట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసేందుకు చర్యలు తీసుకోవాలని కేశంపేట మండల ప్రత్యేకాధికారి రాజారత్నం అన్నారు. శుక్రవారం అల్వాలలో ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డితో కలిసి సర్వేని పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ ఆఫీసులో తహసీల్దార్ మీర్‌ఆజంఅలీ, ఎంఏవో శిరీష, ఎంపీవో కిష్టయ్య, ఏపీవో అజీజ్, సర్వే టీమ్‌తో సమావేశమయ్యారు.

చౌదరిగూడ : కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లో అధికారులు సర్వే నిర్వహించి వివరాలను సేకరిస్తున్నారు. తహసీల్దార్లు జగదశ్వర్, రమేష్‌కుమార్, ఎంపీడీవోలు ప్రవీణ్‌కుమార్, లక్ష్మీఅనురాధ, ఏవో రాజేందర్ రెడ్డి, ఉపతహసీల్దార్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యాచారం : అర్హులందరికీ రేషన్‌కార్డుల జారీకి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సమగ్ర శిశు సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి తెలిపారు. గున్‌గల్‌లో సర్వే చేశారు. యాచారం మండల కేంద్రంలో ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలతలు సర్వే చేశారు. సర్వేలో నిర్లక్ష్యం తగదని అదనపు కలెక్టర్ కలెక్టర్‌ప్రతిమాసింగ్ రైతు వేదిక వద్ద ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలతను ఆదేశించారు. ఆర్‌డీవో అనంతరెడ్డి, తహసీల్దారు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ రూరల్ : రైతు భరోసా పథకానికి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని, ఇందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్ తెలిపారు. అప్పోజిగూడ, కేతిరెడ్డిపల్లి, చాకలిగూడ, చిలుకూరు తదితర గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందితో కలిసి పర్యటించారు. సాగు పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో డీటీ వినోద్, ఆర్ఐలు రోజా, అజిత్‌రెడ్డి రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

● ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నామని, డిసెంబరు చివరి నాటికి నిర్మాణం పూర్తి చేసే బాధ్యత అధికారులదేనన్నారు. అదనంగా ఇళ్లు తీసుకువస్తామని ఆయన చెప్పారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ ఆవరణలో శుక్రవారం మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఆయన శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్ల పథకంలో పారిశుద్య కార్మికులకు ప్రాధాన్యతనిస్తామన్నారు. బీఆర్‌ఎస్ డబుల్ బెడ్‌రూం ఇళ్లంటూ తొమ్మిదిన్నరేళ్లలో ఈ ప్రాంతంతో ఏ ఒక్కరికీ ఇళ్లు కేటాయించకుండా మోసం చేసిందని, ప్రజాపాలనలో పేదలకు లబ్ధిచేకూరేలా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందిరమ్మ కమిటీలు, అధికారులు సమన్వయంతో పథకాన్ని ముందుకు తీసుకుపోతామని, పేద మహిళలకు ఏటా రూ.12వేలు ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు.

సేవచేసే వారికే స్థానిక ఎన్నికల్లో అవకాశం

స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో సేవచేసే వారిని గుర్తించి వారికి అవకాశం కల్పిస్తామని రంగారెడ్డి అన్నారు. కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఇది చేతల ప్రభుత్వమని పేదలు అభివృద్ధిలోకి రావాలనేదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ చాంప్లా నాయక్, డీఈ సీ.హెచ్.సంపత్‌కుమార్, మున్సిపల్ చైర్మన్లు కప్పరి స్రవంతి, మర్రి నిరంజన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, తహసీల్దారు సునీతారెడ్డి, ఎంపీడీవో వెంకటమ్మ, మున్సిపల్ కమిషనర్లు రవీంద్ర సాగర్, అమరేందర్‌రెడ్డి, బాలకృష్ణ, ఉప్పరిగూడ, మంచాల ప్యాక్స్ చైర్మన్లు, ఏదుల్ల పాండురంగారెడ్డి, హన్మంత్‌రెడ్డి, ఏఈ ఎం.రామచంద్రయ్య, నాయకులు శేఖర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, అమృతాసాగర్ పాల్గొన్నారు.

మెరుగైన వసతుల కల్పనే ధ్యేయం

● ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అధికారులు నిబద్దతో పనిచేసి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కోరారు. ఆమనగల్లు, కడ్తాల్, కల్వకుర్తి మండలాల్లో శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. రూ.4.80 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారం, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో కల్వకుర్తి ప్రాంతానికి మహర్దశ ఏర్పడిందని నారాయణ రెడ్డి అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ప్రభుత్వ పథకాలు అందిస్తుందని చెప్పారు. సాగుకు యోగ్యమైన భూములన్నింటికీ ఈనెల 26 నుంచి రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మార్కెట్ చైర్‌పర్సన్లు గీతనర్సింహ, మనీలాసంజీవ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, నర్సింహ, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మోతిలాల్, జగన్, బీచ్యనాయక్, ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, హన్యనాయక్, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

చౌదరిగూడ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కొందుర్గు మండల పరిధిలోని వెంకిర్యాల సంజీవపురం చింతల భూదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్వామివారి కల్యాణం కనుల పండుగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, అలంకరణ, పుణ్యహవాచనం, హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కలాణోత్సవానికి పరిసర గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో తరలి వచ్చి వీక్షించారు. షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, బీజేపీ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, లింగంగౌడ్, యాదమ్మ, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, మాసయ్య గౌడ్, లింగం, శివారెడ్డి, కురుమయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

రైతు ధర్నాకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

శంషాబాద్ రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం షాబాద్‌లో నిర్వహించిన రైతు ధర్నాకు నాయకులు, కార్యకర్తలు పెద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జంగ్ సైరన్ దీక్షను తలపెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్, మల్కారం పీఏసీఎస్ చైర్మన్ సతీశ్, శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, ఆర్‌బీనగర్ కౌన్సిలర్ శ్రీనివాస్, వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఎస్సైలకు సన్మానం



సీతారామ్ రెడ్డి, యాదయ్యలను సన్మానిస్తున్న సీఐ ప్రమోద్‌కుమార్

ఆమనగల్లు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు, తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లలో ఏఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న బి. సీతారామ్ రెడ్డి, కె.యాదయ్యలకు ఎస్సైలుగా పదోన్నతి లభించింది. శిక్షణ పూర్తి చేసుకొని పోలీస్ స్టేషన్లకు చేరుకున్న వారికి శుక్రవారం ఆమనగల్లు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సైలు బి.వెంకటేశ్, శ్రీకాంత్‌లతో కలిసి సీతారామ్‌రెడ్డి, యాదయ్యలను సీఐ బి.ప్రమోద్ కుమార్ సత్కరించి అభినందించారు. అనంతరం బ్యాడ్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మురళీధర్ రెడ్డి, బాల్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎస్సై నిరంజన్‌కు అభినందనలు

కడ్తాల్ : పనితీరును బట్టే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రజల్లో గౌరవం లభిస్తుందని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్‌లు అన్నారు. ఎస్సైగా పదోన్నతి పొందిన నిరంజన్‌కు కడ్తాల పోలీస్ స్టేషన్ వద్ద బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. దశరథ్ నాయక్, ఆనంద్‌లు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, మాజీ సర్పంచ్ రామావత్ తులసీరామ్‌నాయక్, నాయకులు లాయక్‌అలీ, పాండు, మంగళపల్లి నర్సింహ, శ్రీను, లక్ష్మణ్, రమేశ్, సుదర్శన్, బీక్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి

చౌదరిగూడ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని వీరన్నపేట గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు కోరారు. ఈమేరకు జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ జగదీశ్వర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌదరిగూడలో చేపల మార్కెట్ లేకపోవడంతో మహిళలు గంపలు నెత్తిమీద పెట్టుకుని గ్రామాల్లో తిరగేందుకు ఇబ్బందులు పడుతున్నారని, చౌదరిగూడలో మార్కెట్ ఏర్పాటు చేస్తే చేపల అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందని కోరారు. అధికారులు చౌదరిగూడలో చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మొగులయ్య, జంగయ్య, అంజయ్య, సత్యయ్య, బాబు, బాలయ్య, యాదయ్యలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

తలకొండపల్లి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గట్టిప్పలపల్లికి చెందిన ఈదమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. శుక్రవారం మృతదేహాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రభాకర్ రెడ్డి రూ.3వేలు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రేణురెడ్డి రూ.2వేల ఆర్థిక సాయం అందజేశారు. శివకుమార్‌గౌడ్, దామోదర్, రాజశేఖర్, కిషన్, అంజయ్య, మశ్చేందర్, మల్లేశ్, పవన్, అంజన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

షాబాద్/కడ్తాల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం నగరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల, రాజేంద్రనగర్, షాద్‌నగర్ ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, ప్రకాష్‌గౌడ్, వీర్లపల్లి శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డిలు హాజరైయ్యారు. గుడిమల్కాపూర్ చైర్మన్‌గా తలారి మల్లేష్, వైస్‌చైర్మన్‌గా కావలి చంద్రశేఖర్ ముదిరాజ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు పండించిన పూలు, పండ్లు, కూరగాయలకు మద్దతు ధర అందేలా చూస్తామన్నారు. మార్కెట్‌లో రైతులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల నాయకులు వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచులు ఖాజామియా పటేల్, రవీందర్‌నాయక్, నాయకులు మాధవరెడ్డి, సుభాష్‌రెడ్డి, ప్రశాంత్, రాఘవేందర్, మాణిక్యం, బురాన్‌లు ఆయన్ను ఘనంగా సన్మానించారు. గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మల్లేశ్ ముదిరాజ్, వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ముదిరాజ్ లను శుక్రవారం ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ముదిరాజ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండలాధ్యక్షుడు బాల్‌రాజ్, కడప వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కెట్ యార్డ్‌లో కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి వారిని అభినందించారు.



షాబాద్ : చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న నాయకులు



కడ్తాల్ : మల్లేశ్, చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న నర్సింహ, వెంకన్న, బాల్‌రాజ్

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

తలకొండపల్లి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటుకు గట్టిప్పలపల్లి గ్రామస్థులు పోరాటం ఉధృతం చేశారు. పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 78వ రోజుకు చేరాయి. జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలకు సంఘీభావంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే 11 కొత్త మండలాల్లో గట్టిప్పలపల్లిని చేర్చాలని జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్లు శరత్ చంద్ర, ఆంజనేయులు గౌడ్‌లు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల వరకు గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని, 9 గ్రామ పంచాయతీలను కలిపి మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు బాలయ్య, నర్సింహగౌడ్, జంగమ్మ, అల్లావుద్దీన్, బాలయ్య, మోహన్ రెడ్డి, శివ, శివయ్య, శ్రీధర్, రాములు, అశోక్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

శివస్వాముల మండల దీక్షలు ప్రారంభం

చౌదరిగూడ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో గురుస్వామి భూపాలచారి ఆధ్వర్యంలో శివస్వాములకు మాలధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల శివాలయంలో ఉమ్మడి కొందుర్గు మండలం, పరిగి, పరూఖ్‌నగర్, కులకచర్ల, మండలాలకు చెందిన శివ భక్తులు గురుస్వామి భూపాలచారి శివమాల ధారణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివ దీక్షలు స్వీకరించిన స్వాములు కఠిన నియమాలు పాటించాలని సూచించారు. దీక్ష సమయంలో నియమాలు పాటిస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో శివస్వాములు పాల్గొన్నారు.



మాలధారణ అనంతరం శివస్వాములతో గురుస్వామి భూపాలచారి

రక్తదాన శిబిరం విజయవంతం



రక్తదానం చేస్తున్న యువకుడు

కేశంపేట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. శుక్రవారం లేమామిడి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 42 మంది యువకులు రక్తదానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, క్యాంప్ చైర్మన్ లయన్ పి. అంజిరెడ్డి, క్లబ్ సభ్యులు మోహన్ రెడ్డి, జిల్లా చైర్మన్ ఓంకారం, లయన్ యం. అంజయ్య, మన్మధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

ఆమనగల్లు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారు ఉద్యోగ ధర్మాన్ని, విధులను అంకిత భావంతో నిర్వర్తించి సమాజంలో స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆమనగల్లు ఎస్సై బి.వెంకటేశ్ తెలిపారు. చెన్నంపల్లిలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన లక్ష్మణ్, లింగమయ్య, మౌనికలకు శుక్రవారం గ్రామస్థులు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై వెంకటేశ్, కేంద్ర సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత, కవి తగుళ్ల గోపాల్‌లు అతిథులుగా హాజరయ్యారు. ఉద్యోగాలు సాధించిన వారిని, వారి తల్లిదండ్రులను సత్కరించి అంబేడ్కర్ చిత్రపటాలను బహూకరించారు. పి.రాములయ్య, రవికుమార్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.